క్లుప్తంగా

సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : ఈ నెల 25నుంచి తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్–82 ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయం ఆవరణంలో యూనియన్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బోట్ల రమేష్, కార్యదర్శి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిమట్ల రాజు, మామిడి ప్రసాద్, మహేశ్వరి, శ్రవంతి, పద్మ పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

ఆలేరురూరల్ : దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని శర్బనాపురం గ్రామంలో జిందే షామదార్ బాబా దర్గా ఉర్సులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు గ్రామం నుంచి ఊరేగింపుగా పీరీలతో డోలు వాయిద్యాలతో దర్గాకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఉపసర్పంచ్ బుగ్గ నరేష్, బాలరాజు, సత్తరాజయ్య, సిరిగిరి సారయ్య, సురేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సుతిలితాడు బెండల్ అందజేస్తున్న అంబటి రవీందర్‌రెడ్డి

రామన్నపేట : కొనుగోలు కేంద్రాల వద్ద దాతలు ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ లక్ష్మీ జగన్మోహన్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి అన్నారు. సిరిపురం కొనుగోలు కేంద్రాల్లో సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రమ్మరవీందర్‌రెడ్డి శుక్రవారం ధా న్యం విక్రయించే రైతులకు అవసరమయ్యే సుతిలితాడు బెండల్‌ను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, సీఈఓ జంగారెడ్డి, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పంచా యతీ కార్యదర్శి జ్యోతి, పాల సంఘం చైర్మన్ దాడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన జాతరను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఏప్రిల్ 27, 28న నిర్వహించనున్న పూలే, అంబేద్కర్ జన జాతరలను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్టు భవనంలో శుక్రవారం చేతి వృత్తిదారుల సమన్వయ సమితి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాలు, నర్సింహ, రాజు, కిష్టయ్య, కృష్ణ, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్ పనులు పూర్తి చేయాలి

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం గ్రామ శివారులోని బిక్కేరు వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని రా ష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శుక్రవారం బిక్కేరు వా గులో రైతులతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రయ్య, రైతుల ఉన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై సమీక్ష సమావేశం

తుర్కపల్లి : మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీపై శుక్రవారం లబ్ధిదారులతో క్లస్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్ సర్పంచ్‌లు సొక్కుల మోహన్‌రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, ఎంపీడీఓ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాలులో గొర్రెల లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, ఎంపీటీసీలు యశోద కొముురయ్య, నర్సింహ, సర్పంచ్ మల్లేశం, డేగల పాండు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

భువనగిరి : మండలంలోని చందుపట్ల, ముస్యాలపల్లి గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ శాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా పిట్టల వెంకటేశం, ముస్యాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా వడ్డే మహేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణ, శివానంద్, ఆదినారాయణ, శంకర్, వీరస్వామి,బాబు, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గది ప్రారంభం

తుర్కపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గదిని శుక్రవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీటీసీ బోరెడ్డి వనజాహన్మంతరెడ్డి, గిద్దె కరుణాకర్, సర్పంచ్‌ల సత్యనారాయణ, ఆంజనేయులు, అమలబాలక్రిష్ణ, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంస్థాన్ నారాయణపురం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడిమల్కాపురం, సంస్థాన్ నారాయణపురం, జనగాం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, ప్రేమ్‌చందర్‌రెడ్డి, వెంకటేశం, ఎంపీటీసీ శివరాత్రి కవిత, సర్పంచులు మన్నే పుష్పలత, సికిలమెట్ల శ్రీహరి, మన్నే పుష్పలత, కురుమిద్దె కళమ్మ, ఎంపీడీవో రాములు, ఏవో ఉమారాణి, సీఈఓ శేఖర్, శివరాత్రి సాగర్, చిత్రసేనారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

రామన్నపేట : రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం , జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్ సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, ఎడ్ల మహేందర్‌రెడ్డి, ధర్నె రాణి, రేఖ యాదయ్య, నీల జయలక్ష్మీ, కాల్య యామిని, కడమంచి సంధ్య, కోళ్ల స్వామి, యాదయ్య, ఎంపీటీసీలు నర్సింహ, రమేష్, లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, సుధీర్‌బాబు, సింగిల్‌విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

వలిగొండ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం వర్కట్‌పెల్లి, గోకారం, జాలుకాల్వ, నెమిళకాల్వ, గోక్లెపెల్లి ,నాగారం, లోతుకుంట, నరసాయగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కీసరి రాం రెడ్డి, మీసాల శేఖర్, తుర్కపెల్లి మాధవి సురేందర్, మద్దెల సందీప్, వాంగాల భిక్షపతి, తీగల కిష్టయ్య, రాచకొండ బచ్చయ్య, తుమ్మల దామోదర్, ఎంపీటీసీలు బెలిద సునీతా నాగేశ్వర్, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, పసల జ్యోతి విజయానంద్, ఏపీఎం జానీ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మోత్కూరు : రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కంచర్ల అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముశిపట్ల, పాటిమట్ల, దాచారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో, మోత్కూరు వ్యవసాయ మార్కెట్, పొడిచేడు, దత్తప్పగూడెం, అనాజిపురం గ్రామాల్లో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మార్కెట్ సెక్రెటరీ ఎదుళ్ల వెంకటేశ్వరరెడ్డి, సింగిల్‌విండో సీఈఓ కె.వరలక్ష్మి, వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఆ గ్రామాల సర్పంచ్‌లు పేలపూడి మధు, ఎలుగు శోభ, అండెం రజిత, పైళ్ల విజయ, డి.మల్లేషం, ఉప్పల లక్ష్మమ్మ, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహ రెడ్డి, సాజిద్‌పాషా, లక్ష్మయ్య, దేవసరి రాములు, కె.సోంమల్లు, టి.మేఘారెడ్డి



మోత్కూరు : పాటిమట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



వలిగొండ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నూతి రమేష్

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు ఎఫ్‌ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ పేలంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని రహీంఖాన్‌పేట, కప్రాయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తాల్లపెల్లి స్వామి, బండ పద్మ, రైతు సమితి కోఆర్డినేటర్ కొత్త నర్సింహారెడ్డి, సీఈఓ కొణతం వరలక్ష్మి, మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, పెండెం నరహరి పాల్గొన్నారు.



రామన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి



ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

బొమ్మలరామారం : సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనతో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పాలన చూసి కేసీఆర్ నాయకత్వాన్ని పొరుగు రాష్ట్రాల ప్రజలు సైతం స్వాగతిస్తున్నారన్నారు. జాతీయ రాజకీయాల్లో సైతం కేసీఆర్ క్రియాశీలక పాత్ర పోషిస్తారన్నారు. టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాలతో తెలంగాణ ప్రజల కాళ్లు కడిగిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చీకటిమామిడి, క్లస్టర్ ఇన్‌చార్జ్ మచ్చ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిని కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ,మండల అధ్యక్షుడు పొలగాని వెంకటేష్ గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పార్టీ సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, దామోదర్ గౌడ్, ఆదిల్, బీరప్ప, జూపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సమాచారం ఇస్తలేరు

- మోత్కూరు మండల పరిషత్ సమావేశంలో సర్పంచ్‌ల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ రచ్చ కల్పన

మోత్కూరు : ఇందిరాక్రాంతి పథకం కార్యక్రమాలు, సమావేశాలు, వివిధ యూనిట్లకు లబ్ధిదారుల ఎంపికపై తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రచ్చ కల్పన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు సమస్యలను ఏకరువు పెట్టారు. ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లకు లబ్ధిదారుల ఎంపికలో ఏపీఎం వెంకటేశ్వర్లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పాలడుగు, పొడిచేడు, దాచారం, అనాజిపురం, దత్తప్పగూడెం గ్రామాల సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, పేలపూడి మధు, అండెం రజిత, ఎలుగు శోభ, ఉప్పల లక్ష్మమ్మలు ఆరోపించారు. ఐకేపీ ఆధ్వర్యంలోని వరికోత యంత్రాలు నిరుపయోగంగా ఉన్నాయని రాగిబావి సర్పంచ్ రాంపాక నాగయ్య సభ దృష్టికి తెచ్చారు. అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామని, బిల్లులు ఇస్తలేదని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని, వాటిని నియంత్రించాలని కోరారు. పల్లె దవాఖానాలో నియామకమైన డాక్టర్లను అక్కడే పని చేసేలా చూడాలని పొడిచేడు సర్పంచ్ మధు కోరారు. పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు తిరిగి ప్రారంభించాలని ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి కోరారు. పాలడుగులో ఇనుప స్తంభాలు తొలగించి వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ యాదయ్య పేర్కొన్నారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రైతు సహకార సంఘం చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి,ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సీడీపీఓ జోత్స్న, ఏపీఓ కరుణాకర్, ఏపీఎం వెంకటేశ్వర్లు, పశు వైద్యాధికారి సంతోష్‌కుమార్, పంచాయతీరాజ్, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, ఐబీ శాఖల ఏఈలు శ్రీనివాస్, హుస్సేన్, వెంకటేష్, సంతోష్‌రెడ్డి, లింగయ్య, చంద్రశేఖర్, ఎంఈఓ శ్రీధర్, డాక్టర్ హేమంత్‌కుమార్, రెవెన్యూ గిర్దావర్ దాసరి తిరుమలేష్, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఉద్యాన వన క్లస్టర్ అధికారి ఎస్.కె.నసీమా, ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు, అంగన్‌వాడి సూపర్‌వైజర్ మంగమ్మ పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిని సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ధరణి పోర్టల్ ద్వా రా చేసే భూ రిజిస్ట్రేషన్‌లు తహసీల్దార్ పరి శీలన చేసిన తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాల చొల్లరామారం సర్పంచ్ జోజి కోరారు. విద్యుత్ లూజ్‌లైన్ల సమస్య పరిష్కరించాలని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సభకు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి , ఎంపీడీఓ చంద్రమౌళి , సర్పంచ్‌లు బాలెంల త్రివేణి, జోజి, నారగోని అంజయ్య, ఎంపీటీసీలు భారతమ్మ, వెంకటయ్య, పాశం యాదమ్మ, అధికారులు తహసీల్దార్ దశరథ, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే



భూదాన్‌పోచంపల్లి : గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రొగ్రెస్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోటె రజితరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, ప్రమీల, పావని, పారిజాత, శోభ, సువర్ణ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూరు(ఎం): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని రహీంఖాన్‌పేటలో శుక్రవారం సభను నిర్వహించారు. అనంతరం గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, మమత పాల్గొన్నారు.

తుర్కపల్లి: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని తుర్కపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ విజయరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మాలపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అనిత, రత్నాల ఇందిరా, ఉమాలక్ష్మి, ప్రేమలత, మమత, జ్యోతి, మానస, భారతి, మమత, పోచమ్మ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం



వృద్ధురాలితో మాట్లాడుతున్న సత్యం

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెల్లికంటి సత్యం అన్నారు.
సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర శుక్రవారం అల్లందేవిచేర్వు, సర్వేల్, శేరిగూడెం, చిమిర్యాల మీదుగా సాగి సంస్థాన్ నారాయణపురం చేరుకుంది. సర్వేల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించారు. శేరిగూడెంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పాదయాత్రలో బచ్చనగోని గాలయ్య, భాస్కర్, సంజీవ, కె.శ్రీనివాస్, అంజయ్య, సత్యం, శేఖర్‌రెడ్డి, జంగయ్య, వెంకటేశం, జగన్, అంజయ్య, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

నిరుద్యోగులపై నిర్లక్ష్యం తగదు

రామన్నపేట : నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ నెల 28న నల్లగొండలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తలపెట్టిన నిరుద్యోగ దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఆయనవెంట పీసీసీ మెంబర్ నర్సింహాయాదవ్, కె.శేఖర్, సాల్వేరు అశోక్, ఎండీ జమీరుద్దిన్, మల్లేశం, సహదేవ్, జంగయ్య పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

వలిగొండ : శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గల హుండీలలోని కానుకలను కొందరు వ్యక్తులు తీసినట్లుగా జరుగుతున అసత్య ప్రచారా లను నమ్మొద్దని దేవాదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణ అధికారి సుమతి అన్నారు. శుక్రవారం భక్తుల సమక్షంలో హుండిని విప్పి చూపించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త నర్సింహ, ఈవో మోహన్ బాబు, దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్లీనరీ విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 24న మునుగోడులో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ జక్కడి జంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, వీరమళ్ళ వెంకటేశం, పాశం ఉపేందర్‌రెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, ఆడెపు పరదేశి, చెన్నోజు బ్రహ్మాచారి, సుక్క గాలయ్య, బాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలి



భువనగిరి : రంజాన్ కానుకలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వలిగొండ : రంజాన్ కానుకలు అందజేస్తున్న నాయకులు



భువనగిరిటౌన్ : రంజాన్ పండుగ సామగ్రి అందజేస్తున్న నాయకులు



బీబీనగర్ : రంజాన్ కానుకలు అందజేస్తున్న నాయకులు

వలిగొండ : ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకుంటూ ప్రజలు మత సామరస్యానికి పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, కందారపు యశోద కొముురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, ఎమ్మెలింగ స్వామి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ముస్లిం కుటుంబాలకు పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ కానుకలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలుసం రమేష్, సురకంటి వెంకట్ రెడ్డి, రత్నయ్య, సత్యనారాయణ, లింగ స్వామి, ప్రభాకర్, వెంకన్న, సత్యనారాయణ, భిక్షపతి, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ముస్లింలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ

భువనగిరి : రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని తాజ్‌పూర్, హన్మాపురం, వడపర్తి, బీఎన్ తిమ్మాపురం, బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లోని ముస్లింలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సొంత నిధులతో సమకూర్చిన రంజాన్ కానుకలను స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బొమ్మార్యం సురేష్, కస్తూరి మంజుల, రమేష్, సంజీవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ర్యాకల సంతోష్‌కుమార్, ఉదుత శారద, మధు, సుధాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని ముస్లింలకు యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ పండుగ సామగ్రిని పంపిణీ చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఇంతియాజ్, ఇశ్రత్‌జహాన్, ఇస్తియాక్ ఉన్నారు. ఆర్‌కె ఆస్పత్రి, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ అశ్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని ముస్లింలకు డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన రంజాన్ కానుకలను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెంటయ్యగౌడ్, ఎంపీటీసీలు నరేందర్‌రెడ్డి, భార్గవ్, ప్రవీణ్, రఘు, వేణు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీపీఆర్ విధానంపై అవగాహన

మోత్కూరు : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీపీఆర్ విధానంపై ప్రజా ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు వైద్యాధికారి ఎం .హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన, జడ్పీటీసీ గోరుపల్లి శారద, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.యాదయ్య, ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణాచారి పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని మార్కొండేయ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీకి చెందిన పలువురు మహిళలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడాతూ వార్డుల్లో తీవ్ర నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదని వాపోయారు. సమస్య పరిష్కరించకుంటే ఖాళీ బిందెలతో ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏలె చంద్రమౌళి, ధనలక్ష్మి, అక్షర, భవాని, లక్ష్మి ప్రశాంతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

మోత్కూరు : సర్వీసు క్రమబద్ధీకరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలి పారు. అనంతరం ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ గో రుపల్లి శారదలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శోభన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మే దేను ఘనంగా నిర్వహించాలి

భువనగిరిటౌన్ : మే డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో సీఐ టీయూజిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాండు, మల్లేశం పాల్గొన్నారు.

రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో గుండెపోటుతో మృతి చెందిన కంచల్ తండాకు చెందిన దీరావత్ నాను నాయక్ కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, తండా మాజీ సర్పంచ్ శ్రీరాములు నాయక్ శుక్రవారం వేర్వేరు ప్రకటనలో డిమాండ్ చేశారు .

సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, నర్సింహులు, రహెమత్ షరీఫ్, ఆంజనేయులు, సత్యనారాయణ, మహేందర్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మోత్కూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ రచ్చ కల్పన, మదర్ డెయిరీ డైరెక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారద, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, రైతు సేవా సహకార సంఘం కంచర్ల అశోక్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.యాదయ్య, ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకలకు సిద్ధం



భువనగిరి పట్టణంలో ముస్తాబైన ఈద్గా

భువనగిరిటౌన్: రంజాన్ పండుగకు భువనగిరి పట్టణం ముస్తాబైంది. పండుగ నేపథ్యంలో పట్టణంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని మసీద్‌లతో పాటు రంజాన్ ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం 9 గంటలకు హైదరాబాద్ రోడ్డులో గల ఈద్గా వద్ద జరిగే ప్రార్థనలకు పెద్దఎత్తున ముస్లింలు హాజరుకానున్నారు. ఈద్గా వద్ద ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఈదుల్ ఫితర్

రంజాన్ మాసంలో ఉపవాసాల ముగిసిన తర్వాతి రోజు ఈదుల్ ఫితర్ పండుగ జరుపుకుంటారు. పండగ రోజు ఈద్గాల వద్ద రెండు రకాత్ ఈదుల్ ఫితర్ వాజిబ్ నమాజ్‌ను చేస్తారు. నమాజ్ తర్వాత పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం : అజీజ్ హుస్సేన్, ఈద్గా మతవల్లీ

ఈద్ ప్రత్యేక నమాజ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.వజూ చేయడం కోసం మంచి నీరు ఏ ర్పాటు చేశాం. పండుగ నమాజ్ ఉదయం 9 గంటలకు ఉంటుంది. ముస్లిం సోదరులు సమయానికి వచ్చి ప్రత్యేక నమాజ్ ఆచరించాలని కోరుతున్నాం.